# న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయాలి

- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదిలాల్



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న యాదిలాల్

**ఆమనగల్లు, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) :** న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ తెలిపారు. ఆమనగలు పట్టణంలో ఈనెల 22న పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆమనగల్లు కోర్టు ఆవరణలో శుక్రవారం సచివాలయం ముట్టడి, పాదయాత్ర విజయవంతంపై బార్ అసోసియేషన్ సభ్యులు సన్నాహక సమావేశం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదిలాల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాదయాత్ర విజయవంతంపై చర్చించారు. ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం రూపకల్పన ప్రభుత్వంపై ఒత్తిడికి పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. నాలుగు ప్రధాన డిమాండ్లతో సచివాలయం వరకు పాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా న్యాయవాదుల రక్షణ చట్టం రూపొందించి అమలు చేయాలని, 41ఏపీఆర్ సీసీ చట్టం సవరించాలని, న్యాయవాదులకు ఆరోగ్య భీమా రూ.2 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలని, జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10 వేలు స్టైఫండ్ ఇవ్వాలని యాదిలాల్ కోరారు. 22న ఉదయం 10 గంటలకు ఆమనగల్లు కోర్టు ఆవరణలో పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. పాదయాత్రలో పలు బార్ అసోసియేషన్ల సభ్యులు, న్యాయవాదులు పాల్గొంటున్నట్లు తెలిపారు. మొదటిరోజు కందుకూరు వరకు పాదయాత్ర కొనసాగుతుందని, రెండవ రోజు తుక్కుగూడ వరకు, మూడవరోజు సచివాలయం వరకు పాదయాత్ర ఉంటుందని వివరించారు. న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సన్నాహకసమావేశంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, కోశాధికారి కొప్పు కృష్ణ, గ్రంథాలయ సెక్రటరీ పసుపుల మల్లేష్, క్రీడా కార్యదర్శి ఏ.శేఖర్ మరియు సభ్యులు, సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ శర్మ, మల్లేపల్లి జగన్, మల్లేష్, మధు గౌడ్, గణేష్ గౌడ్, జగన్ గౌడ్, సంతోష్. దేవేందర్, శివ శంకర్, మహేశ్వర్, మహేష్, బిక్యానాయక్, సర్దార్ నాయక్, శ్రీనివాస్, శిరీష్, శ్రీశైలం, రమేష్, నరేందర్, రామచందర్ మరియు మహేష్ ఉన్నారు.

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసిన సర్పంచ్ బొప్పిడి గోపాల్



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసిన గోపాల్

**కడ్తాల్, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) :** మండల పరిధిలోని రావిచేడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్ టీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు హనుమంతు నాయక్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు మహేందర్ రెడ్డి, పవన్ కుమార్ మరియు సాయికుమార్ పాల్గొన్నారు.

## సర్పంచ్ అనురాధ కిషన్ రెడ్డికి సన్మానం



సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఆమనగల్లు మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీత నరసింహ

**ఆమనగల్లు, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) :** మాడుగుల మండల పరిధిలోని కొలుకులపల్లి గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన బట్టు అనురాధ కిషన్ రెడ్డిని శుక్రవారం ఆమనగల్లు మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీత నరసింహ కలిశారు, ఈ సందర్భంగా సర్పంచ్ అనురాధ కిషన్ రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మాజీ జెడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాసరెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ సెల్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్ రాజ్, కృష్ణ, నరసింహ మరియు దస్తగిరి పాల్గొన్నారు.

## ఏడు గొర్రె పొటేళ్లను ఎత్తుకెళ్లిన దొంగలు



**షాద్‌నగర్, డిసెంబర్ 19(ఆంధ్రప్రభ) :** ఏడు గొర్రె పొట్టేళ్లను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన ఫరూఖ్ నగర్ మండలం గట్లవెల్లి గ్రామంలో చోటు చేసు కుంది. గట్లవెల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మూడవత్ భాస్కర్ తన వ్యవసాయ క్షేత్రంలో షెడ్డులోని గొర్రె పొటెళ్లను పెంచు కుంటున్నారు. దసరా పండుగ సందర్భంగా అమ్మవారికి సంప్రదాయబద్ధంగా బలిచ్చేందుకు పొటెళ్ల ను పెద్ద ఎత్తున ఆయన పెంచారు. అయితే గురువారం రాత్రి గుర్తు తెలియని దొంగలు షెడ్డులో ప్రవేశిం చి మందలోని ఏడు గొర్రె పొట్టెళ్లను ఎత్తుకెళ్లారని భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు ఇక్కడ దొంగతనం జరగలేదని కేవలం గొర్రె పొట్టెళ్లను చూసి వాటిని గమ నించి పథకం ప్రకారం ఎత్తుకెళ్లారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాదితుడు మిడియాకు తెలిపారు. దసరా పండుగ కోసం అమ్మవారికి బలిచ్చేందుకు ఈ గొర్రె పుట్టెళ్లను తాను ఎంతో అపురూపంగా పెంచు కున్నట్లు భాస్కర్ తెలిపారు.

## బస్తీబాట పేరుతో బీఆర్ఎస్ కొత్త నాటకం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణా నాయక్

**ఆమనగల్లు, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) :** ఆమనగల్లు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బస్తీ బాట పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్ అన్నారు. గత 10సంవత్సరాలు రాష్ట్రంలో, ఐదు సంవత్సరాలు నియోజకవర్గంలో అధికారంలో ఉండి ఆమనగల్లు మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. శుక్రవారం ఆమనగలు పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కృష్ణ నాయక్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మున్సిపాలిటీలో ఒక డబల్ బెడ్ రూం ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఇచ్చిన హామీలు జూనియర్ కళాశాల భవనం, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు, 100 పడకల ఆసుపత్రి షాపింగ్ కాంప్లెక్స్, డబల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇలా ఎన్నో హామీలు చెప్పి మున్సిపాలిటీ ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. మళ్లీ ఏం మొహం పెట్టుకుని ప్రజల్లోకి వెళ్తున్నారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ అలీమ్, ఎండి ఫరీద్, దేవరశెట్టి మహేష్, మహమ్మద్ రఫీ, దుడ్డు కృష్ణ యాదవ్ తదితరులు ఉన్నారు.

## శేరిగూడ పీఓపై హైకోర్టులో పిటీషన్

**శంకర్‌పల్లి, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ):** ఇటీవల ముగిసిన శేరిగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఓ అధికారి ఆర్డర్ లేకుండా విధులు నిర్వర్తించి ఓ అభ్యర్థి వర్గానికి పూర్తి మద్దతు తెలిపారని పేర్కొంటూ మిగితా సర్పంచ్ అభ్యర్థులు హై కోర్టును ఆశ్రయించారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రంలో ఎవరూ గుర్తుపట్టకుండా మహిళా అధికారి స్కార్ఫ్ ధరించి ఓ అభ్యర్థికి అనుకూలంగా వ్యవహరించడం జరిగిందని వివరించారు. శేరిగూడ గ్రామ పంచాయతీలో మళ్ళీ ఎన్నికలు నిర్వహించాలని వారు పేర్కొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది



కమిషనర్ శంకర్ నాయక్‌తో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్‌లను అందజేస్తున్న శివలింగం

**ఆమనగల్లు, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) :** అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవ్వారీ శివలింగం అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాజకీయాలకతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం 5, 15వ వార్డులకు చెందిన పసు నూరి అలివేలు వెంకటాచారి, ఓర్సు నర్సమ్మ లక్ష్మయ్య లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ము న్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ శివలింగం అందజేశారు. అనంతరం శివలింగం మాట్లాడుతూ సామాజిక న్యాయా నికి అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్‌ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన చెప్పారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండీ గౌస్, పులికంటి మైసయ్య, రేవంత్ మిత్ర మండలి రాష్ట్ర నాయకులు గుండ్రాతి కుమార్ గౌడ్, పసునూరి శివ చారి, నరేష్ మరియు సుభాష్ పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన ఋణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై ఋణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు ఋణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు ఋణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. ఋణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-12-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942516658 | కర్రె రాజు |
| 2 | జూబ్లీహిల్స్ | 103942519372 | మాడగోని దీపిక |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్